# జేఎన్‌టీయూహెచ్‌లో రేణుకా ఎల్లమ్మ బోనాల జాతర



జేఎన్‌టీయూహెచ్ ప్రాంగణంలో బోనాలతో సిబ్బంది, విద్యార్థులు



బోనాల ఉత్సవంలో కళాశాల సిబ్బంది

కూకట్‌పల్లి,జూలై 13(ఆంధ్రప్రభ):ఆషాడమాస బోనాలను పురస్కరించుకొని జేఎన్‌టీయూహెచ్‌లో రేణుకా ఎల్లమ్మ బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి బోనాలు, అమ్మవారికి ఒడి బియ్యం, పోతురాజుల విన్యాసాలు, డప్పు కళాకారుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించి మధ్యాహ్నం 1 గంటల నుండి అన్న సంతర్పణ జేఎన్ ఆడిటోరియంలో ఆలయ కమిటీ మెంబర్స్ మాధవరెడ్డి, దామోదర్‌రెడ్డి, రవికుమార్, శంకర్, వెంకటేష్, భాస్కర్, బాలరాజు, వసంతకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఇంకా రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, జీవి.నర్సింహ్మా, డైరెక్టర్లు రవిందర్‌రెడ్డి, కామాక్షి ప్రసాద్, కృష్ణమోహన్, బాలునాయక్, యాదయ్య, జీవి.శ్రీనివాస్, వినయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో సివిల్ ఇంజినీరింగ్, ప్రింటింగ్ టెక్నాలజీ విభాగాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1996-2000 బ్యాచ్‌కు చెందిన రెండు విభాగాల విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకను సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన సెమినార్ హాల్‌లో నిర్వహించారు. తమ 25 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో బోధించిన అధ్యాపకులను సన్మానించారు. ఉపకులపతి ఆచార్య కిషన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించగా రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, పూర్వ విద్యార్థుల సమ్మేళనం వ్యవహారాల డైరెక్టర్ భ్రమర తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్టీయూలో ఘనంగా బోనాలు

**కూకట్ పల్లి, వెలుగు:** జేఎన్టీయూ వర్సిటీ ప్రాంగణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం బోనాల ఉత్సవం ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. డప్పుల వాయిద్యాలు, పోతరాజుల డాన్స్‌లు, విన్యాసాలతో బోనాల జాతర ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. ఆలయ కమిటీ సభ్యులు దామోదర్‌రెడ్డి, శంకర్ యాదవ్, రవికుమార్‌గౌడ్, భాస్కర్, బాలరాజు, మాధవరెడ్డి, వెంకటేశ్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

# 'మాక్'తో మేల్కొలుపు



**ఇంజనీరింగ్ ఆప్షన్లు సరిచేసుకోవడానికి అవకాశం**

- అతి విశ్వాసంతో సీటు పోగొట్టుకున్న టాపర్స్
- 2 వేల ర్యాంకు వచ్చినా సీటు రాని వైనం.. ఆలోచించి ఆప్షన్లు ఇవ్వాలంటున్న నిపుణులు
- ఈ నెల 18న తొలి విడత సీట్ల కేటాయింపు

సాక్షి, హైదరాబాద్

ఇంజనీరింగ్ మాక్ సీట్ల కేటాయింపు విద్యార్థులకు అనేక అనుభవాలను నేర్పింది. ఆప్షన్ల ఎంపికలో అతి విశ్వాసం పనికిరాదని స్పష్టం చేసింది. మంచి ర్యాంకు వచ్చినా తక్కువ ఆప్షన్లు పెట్టడం వల్ల సీటు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఎక్కువ ర్యాంకు వచ్చిన వారికి కోరుకున్న బ్రాంచీలో సీటు వచ్చింది. అయితే, ఇక్కడ జాగ్రత్తగా వ్యవహరించకపోతే అసలు సీట్ల కేటాయింపులో నష్టం జరిగే వీలుంది. ఆప్షన్లు ఇవ్వడంలో పొరపాట్లు చేసిన వారు ఇప్పుడు వాటిని సరి చేసుకుంటారు. దీంతో ఈ నెల 18న చేపట్టే అసలు సీట్ల కేటాయింపులో చాలా మార్పులు ఉండే వీలుందని

మిగతా 3వ పేజీలో ▶

ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్ వైపు వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. 2023-24తో పోలిస్తే 2024-25లో 16 వేల మంది పెరిగి, 1.07 లక్షలకు ఇంజనీరింగ్ ప్రవేశాలు చేరాయి. కాబట్టి ఎప్‌సెట్ అసలు సీట్ల కేటాయింపులో చాలా మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఎందుకంటే తక్కువ ఆప్షన్లు ఇచ్చినవాళ్లు ఈసారి వాటిని పెంచుతారు. మంచి ర్యాంకులు ఉండి సీట్లు వచ్చిన విద్యార్థులు టాప్ కాలేజీల్లో మార్పులు కోరుకుంటారు. కాబట్టి మాక్‌లో వచ్చిన సీటు అసలు కేటాయింపులో ఉండకపోవచ్చు. 20 వేల ర్యాంకుపైన వచ్చిన విద్యార్థులు దీన్ని ప్రధానంగా గుర్తు పెట్టుకోవాలని, ఇందుకు తగ్గట్టుగా ఆప్షన్ల ఎంపికపై కసరత్తు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**జాగ్రత్తగా ఆప్షన్లు ఇవ్వాలి**

# 'మాక్'తో మేల్కొలుపు

▶ మొదటి పేజీ తరువాయి

నిపుణులు చెబుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే జాగ్రత్తగా ఆప్షన్లు మార్చుకోవచ్చని సూచిస్తున్నారు.

**2 వేల ర్యాంకుకూ సీటు రాలే..**

మాక్ సీట్ల కేటాయింపులో 83,054 సీట్లకు 77,154 సీట్లు భర్తీ అయ్యాయి. దాదాపు 95 వేల మంది విద్యార్థులు ఆప్షన్లపై కసరత్తు చేశారు. అయితే, 16,905 మంది ఆప్షన్లు ఇచ్చినా సీట్లు పొందలేకపోయారు. వీళ్లంతా తక్కువ కాలేజీలు, కొన్ని బ్రాంచీలను మాత్రమే ఎంచుకున్నారు. మొదటి దశ కౌన్సెలింగ్ కాబట్టి జేఈఈ ద్వారా జాతీయ కాలేజీలకు వెళ్లే విద్యార్థులు కూడా రాష్ట్ర ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేశారు. ఎక్కువ ఆప్షన్లు ఇవ్వకపోవడం వల్ల మంచి ర్యాంకు వచ్చినా వారికి సీటు రాలేదు. ఒక విద్యార్థినికి ఎప్‌సెట్‌లో 2 వేల ర్యాంకు వచ్చింది. అయినా మాక్ సీట్ల కేటాయింపులో సీటు రాలే దు. ఒక విద్యార్థికి 50 వేల ర్యాంకు వచ్చినా టాప్ 15 జాబితాలో ఉన్న కాలేజీలో సీఎస్ఈ బ్రాంచీలో సీటు వచ్చింది. ఇతను ఎక్కువ ఆప్షన్లు ఇవ్వడం వల్ల ఇలా జరిగింది.

# More students undertake gig work for added skills and extra income

Nirupa.Vatyam
@timesofindia.com

**Hyderabad:** Be it for the flexibility, the chance to make some extra money, or for skill development, gig work has become the go-to option for students in higher educational institutions in recent times.

According to the Building the Next Generation of Tech Professionals report, released by NASSCOM recently, 44% of students are interested in gig work or freelancing. Reasons range from the autonomy it offers, increased access, and educational and institutional support. The survey was conducted in over 200 engineering colleges.

"Apart from regular internships and projects, I took up several projects, right from my second year of BTech to build my resume," said Karthikeya B, who completed his BTech in 2025 and secured a job with Rs 40 lakh as annual package. He added: "While my coursework focused on web development using Python, I learned and did projects on web development using Java scripts on the side. In my third year, I did projects based on machine learning, deep learning, and cyber security."

The freshly minted engineer said it is his interest in Java which helped him crack job interview. He got placed in first semester of his fourth year in a US-based company.

Another student, Shiva Krishna C, a final-year mechanical engineering student, said he took up freelancing to earn a passive income. "Right now, there is a huge demand for digital marketing and content creation as we have many social media influencers. To earn while studying B Tech, I learned image and video editing using YouTube and now charge influencers for making thumbnails for memes and video editing," said a student of JNTUH University College of Engineering, Science & Technology.

He said that this gig work will help him earn a livelihood if he fails to secure a job after engineering or will become a source of side income in the future. "I am also doing projects on user experience (UX) and user interface (UI) to stand out from the crowd during placements," he added.

Faculty in these colleges say that they are encouraging students to take up various projects and internships, as coursework alone will not help them secure a job or build their own firm. "Those students who work on building their resume right from the start and are putting efforts to acquire various skills and are getting high-paying jobs," said Bangarraju Jampana, TPO, BV Raju Institute of Technology (BVRIT) adding students too have realised the importance of taking up projects or internships to gain practical exposure.

## CHOOSING ENTREPRENEURSHIP

- Many students inclined to start own ventures rather than becoming part of workforce
- Report states that 39% students chose entrepreneurship



- Faculty said many students looking to start at least small business that could help them earn about ₹50,000 to ₹1 lakh per month
- Students say building their resume, right from start of academic year, is landing the jobs with fat packages

"Right from the first year, they are attending workshops & networking to acquire required skills to launch their business
— KVK Rao | WHO RUN AN ENGINEERING COLLEGE IN THE CITY